కేటీఆర్‌కు ఉగాది శుభాకాంక్షలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ శాసనసభ స్పీకర్ స్వామిగౌడ్‌తో కలిసి మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్ హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.
– మర్రిగూడ,ఏప్రిల్ 9

శ్రీరామనవమి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రం ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు, గ్రామస్తులు

చిట్యాల, ఏప్రిల్ 9: మండలం వెలిమినేడు సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాల కరపత్రాన్ని మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంశాల విష్ణు, కర్నూరి నర్సింహారెడ్డి, అంతటి నర్సింహాగౌడ్, వెల్ది రాఘవరెడ్డి, దేశబోయిన నర్సింహ, అంతటి రాజు, అంశల అనిల్ కుమార్, అంతటి ప్రశాంత్ గౌడ్, గోలి నరేశ్, అంశల అజయ్ కుమార్ పాల్గొన్నారు

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేయగా గ్రామ పెద్దలు శాగం రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, సైదిరెడ్డి, వీరారెడ్డి, కృష్ణ, సైదయ్య, నాగిరెడ్డి, లింగారెడ్డి, బ్రహ్మం, నరేశ్, కలమ్మ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కుక్కడంలో ఇఫ్తార్ విందు

మాడ్గులపల్లిలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు

మాడ్గులపల్లి, ఏప్రిల్ 9 : మండలంలోని కుక్కడం గ్రామంలో మంగళవారం ఎంపీటీసీ మాధవరెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలూ రామచంద్రారెడ్డి, పందిరి అశోక్, బొంగరాల వేణు, పందిరి వెంకన్న, నూకపంగ నాగయ్య, మునగాల వెంకట్‌రెడ్డి, నసీర్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ..

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో ముస్లింలకు మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల యాదయ్య, జోగు లక్ష్మయ్య, మస్జిద్ కమిటీ సభ్యుడు ఎండీ జహంగీర్, పానుగుళ్ల వెంకటేశం, పంతంగి వెంకటేశం, మహ్మద్ గాలీబ్, వాజీద్, గాలీబ్ బాబాలు పాల్గొన్నారు.

చిట్యాల : గుండ్రాంపల్లిలో..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లేదా క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

క్రోధి నామ సంవత్సరంలో అందరి కోరికలు నెరవేరాలి

• ఉగాది వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి • ఆలయాల్లో పంచాంగం శ్రవణం చేసిన అర్చకులు



నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయంలో అర్చకుడిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

నల్లగొండ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, సంఘం నాయకులు

రామగిరి, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సరంలో ప్రజల ఆలోచన కోరికలు నెరవేరి ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడి ప్రార్థిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. ఉగాదిని పురస్కరించుకుని నల్లగొండలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో తన సోదరుడు బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పురోహితులు పంచాంగ శ్రావణం చేశారు. చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు కవులు, గాయకులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ ఉట్కూరి సందీప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, సింగం రాంమోహన్, కంచనపల్లి రవీందర్‌రావు, చింతల యాదగిరి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు యామ కవితాదయాకర్, మారగోని గణేశ్, సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల విజయ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ

క్రోధి నామ సంవత్సరం పురస్కరించుకుని టీఎస్ యూటీఎఫ్, జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లో 'ప్రకృతి పానీయాలు సేవిద్దాం – శీతల పానీయాలు మనేద్దాం' అనే నినాదంతో ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి ఉగాది పచ్చడి పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చడిలో ఉండే షడ్రుచులకు సంబంధించిన పదార్థాలు మానవ శరీరానికి ఎంతో మేలు చేస్తామని తెలిపారు.

కవి సమ్మేళనం

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సాయంత్రం సామాజిక కవి సమ్మేళనం నిర్వహించారు.

కార్యక్రమాల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు జంగయ్య, చావా రవి, కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు సైదులు, వెంకటేశం, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నర్రా శేఖర్‌రెడ్డి, అరుణ, నలపరాజు వెంకన్న , కవులు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : శివాంజనేయ స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం చదువుతున్న పురోహితుడు

చిట్యాల :శివాలయంలో పంచాంగం శ్రవణం పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి

నార్కట్‌పల్లి : తిరుమలగిరి ఆంజనేస్వామి ఆలయంలో పంచాంగం పఠిస్తున్న అర్చకుడు ఉత్తరపల్లి నరసింహాచార్యులు

కేతేపల్లి శివాలయంలో...

అడవిదేవులపల్లిలో పంచాంగం శ్రవణం చేస్తున్న అర్చకుడు

మర్రిగూడలో గ్రామస్తులకు ఉగాది పచ్చడిని అందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చెర్కు శ్రీరామ్ గౌడ్

నల్లగొండ: హిందూ వాహిని ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్‌లో పచ్చడి పంపిణీ చేస్తున్న సభ్యులు

శాలిగౌరారం : సీతారామచంద్రస్వామి దేవాలయంలో ..

నర్రా రాఘవరెడ్డి జీవితం యువతకు ఆదర్శం

నల్లగొండలో నర్రా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నార్కట్‌పల్లి : నర్రా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఎం నాయకులు

రామగిరి, ఏప్రిల్ 9: ఆదర్శ ప్రజానాయకుడు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డివ 9వ వర్ధంతిని నల్లగొండలోని దొడ్డికొమురయ్య భవనంలో మంగళవారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి హాజరై నర్రా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. నర్రా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, దండంపల్లి సత్తయ్య, సైదాచారి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: నర్రా రాఘవ రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్, అర్థం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అనిల్‌కుమార్

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 9: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన మెండె అనిల్‌కుమార్‌యాదవ్ మంగళవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చిన పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితాశ్రీధర్‌రెడ్డి, నాయకులు చలమల వెంకట్‌రెడ్డి, చెన్ను వెంకటనారాయణరెడ్డి, కొంపల్లి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

సామ సైదులు (ఫైల్)

త్రిపురారం, ఏప్రిల్ 9: మండలంలోని చెన్నాయిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సామ సైదులు (49) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. వివరాల ప్రకారం పాఠశాల విధులను ముగించుకోని ఇంటికి వెళ్లగా మధ్యాహ్నం భోజనం అనంతరం ఇంట్లో కొద్ది సేపు విశ్రాంతి తీసుకోగా ఎడమ వైపు గుండె నొప్పిగా ఉందని భార్యతో చెప్పి దవాఖానకు వెళ్తుండగా అక్కడే కుప్పకూలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు సైదులుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.20వేలను ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, గోపి కుటుంబసభ్యులకు అందజేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సైదులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో యుటీఎఫ్ నాయకులు చావా రవి, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, పీఆర్‌టీయూ నాయకులు కిశోర్, పరమేశ్, విశ్రాంత ఉపాధ్యాయులు బంగారయ్య, సత్యనారాయణ, చారి, విజయ్ పాల్గొన్నారు.

ఆహ్లాదం..ఆరోగ్యం

స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతున్న చిన్నారులు, యువకులు

చిట్యాల, ఏప్రిల్ 9 : ఇప్పటి వరకు పెద్ద పట్టణాలకే పరిమితమైన స్విమ్మింగ్ పూల్స్ చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయి. చిట్యాల పట్టణంలో పాలశీతలీకరణ కేంద్రం ఎదురుగా కూడా స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువత, పెద్దవారు ఉదయం వేళల్లో ఈత కొడుతుండగా చిన్న పిల్లలను తల్లిదండ్రులు సాయంత్రం ఇక్కడి తీసుకొచ్చి ఈత నేర్పిస్తున్నారు. పట్టణానికి సమీపంలో ఉండడం, చార్జీలు కూడ అందుబాటులో ఉండటంతో అందరూ స్విమ్మింగ్ పూల్ కు వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈత కొట్టడానికి గంటకు రూ. 100 చొప్పున తీసుకుంటుండగా డిస్కౌంట్‌పై నెలకు రూ. 2000లకు కార్డులను అందజేస్తున్నారు.

ఆరోగ్యం అందించాలని ..

పట్టణ ప్రజలకు ఏదైనా కొత్తదనంతో ఆనందం, ఉత్సాహాన్ని అందించాలని స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశా. ప్రజలకు ఆనందంతోపాటు ఆరోగ్యాన్ని అందించే ఈత కొలను ప్రజలకు అందుబాటులో లేక పోవడంతో దానిని ఏర్పాటు చేసి కొంత ఆదాయం పొందుతున్నా.
– కందాటి కృష్ణారెడ్డి, నిర్వాహకుడు